# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు


సంపుటి : 01 | సంచిక : 106 | వరంగల్ | శనివారం, 03 జనవరి 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






# ఒకే శాఖ.. ఒకే వేతన విధానం
# అమలు చేయండి

## వరంగల్ ఉమ్మడి జిల్లా సదస్సులో అర్చక జేఏసీ నేతలు

**పాలకుర్తి వాణి, వరంగల్ :**

దేవాలయ వ్యవస్థకు మూలస్తంభాలైన అర్చక ఉద్యోగులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా ఒకే శాఖ ఒకే వేతన విధానాన్ని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లా అర్చక ఉద్యోగుల సదస్సు పాతర్లపాడు నరేష్ శర్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ విశిష్ట అతిథిగా, రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ.. 2017లో ప్రభుత్వం విడుదల చేసిన జీవో 577 ప్రకారం 686 దేవాలయాల్లోని 5625 మంది అర్చక ఉద్యోగులకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలు అందాల్సి ఉందన్నారు. అయితే, నేటికీ కేవలం 3327 మందికి మాత్రమే వేతనాలు అందుతున్నాయని, మిగిలిన 2223 మందిని దేవాదాయ శాఖ అధికారులు అన్యాయంగా విస్మరించారని మండిపడ్డారు. డివిఆర్ శర్మ మాట్లాడుతూ.. దేవాదాయ శాఖలో అర్చకులకు కనీసం రూ.1500 వేతనం కూడా అందడం లేదు. కానీ, అదే ఆదాయం నుంచి 12% EAF ద్వారా జీతాలు పొందుతున్న అధికారులు మాత్రం ట్రెజరీ వేతనాలు, పెన్షన్లు, హెల్త్ కార్డులతో అన్ని సౌకర్యాలు అనుభవిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షులు గట్టు శ్రీనివాసాచార్యులు, రవీంద్రాచార్యులు, వెల్ఫేర్ బోర్డు సభ్యులు కృష్ణమాచారి, శ్రావణ కుమార చారి, నారాయణస్వామి, జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద్ శర్మ, ఉపాధ్యక్షులు టక్కరి సత్యం టిఎన్జీవోస్ నాయకులు ఆకుల రాజేందర్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.





పాత నేరస్థుల కదలికలపై

# నిఘా పెట్టండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** గతంలో చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగలపై నిఘా పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సిసిఎస్ పోలీసులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సిటీ క్రైమ్ స్టేషన్ ను శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీల కోసం సిసి ఎస్ కు చేరుకున్న సిపికి అధికారులు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా.. అనంతరం సీపీ పాత నేరస్తుల ఫోటోలను పరిశీంచి, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. చోరీల నివారణకు తీసుకుంటున్న చర్యలను సీపీ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, చోరీల నియంత్రణ కోసం చేపట్టాల్సిన ముందస్తూ చర్యలను అధికారులు సూచించారు. క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీ సదయ్య, సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్లు రాఘవేందర్, రామకృష్ణతో ఎస్. ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# మురుగు కాలువల శుభ్రం

- 'పాలకుర్తి వాణి' కథనానికి స్పందన
- సర్పంచి, ఉప సర్పంచ్ చొరవ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** నియోజకవర్గ కేంద్రంలో పలు సమస్యలు తిష్ట వేశాయి. ఆయా అంశాలపై 'సర్పంచి.. ఒకసారి ఇటు చూడండి' అనే శీర్షికతో పాలకుర్తి వాణి దినపత్రికలో గత నెల 31న కథనం ప్రచురితమైంది. ఈ స్టోరీపై పాలకుర్తి పాలకవర్గ సభ్యులు స్పందించారు. సర్పంచి కమ్మగాని విజయ నాగన్న గౌడ్, ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ కుమార్ శుక్రవారం స్పందించి పంచాయతీ సిబ్బందితో కాలువలను శుభ్రం చేయించారు. పేరుకుపోయిన పూడిక మట్టి తీయించారు.



పాలకుర్తి వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు
epaper.palakurthivani.com
31 Dec 2025 - Page 3

సర్పంచి.. ఒకసారి ఇటు చూడండి

- మురుగునీటి నిల్వ తో భరించలేని దుర్వాసన
- శుభ్రం చేయాలని స్థానికుల వేడుకోలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. పాలకవర్గ సభ్యులు కొలువుదీరారు. ఇక క్రమంగా గ్రామాల్లో అభివృద్ధి సౌకర్యాలు మెరుగు పడటమే తరువాయి.. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని చాలా వీధుల్లో మురుగునీటి వ్యవస్థ అధ్వానంగా ఉంది. శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన కారణంగా స్థానికులు భరించలేకపోతున్నారు. నిత్యం నానా ఇబ్బందులు పడుతున్నారు. నూతన పాలక వర్గ సభ్యులు పట్టించుకోవాలని కోరుతున్నారు. పాలకుర్తి

# పెరుగుతున్న మహిళల ఆర్థిక ప్రగతి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**పాలకుర్తి వాణి, జనగామ :** మహిళలకు అనువైన, ఆర్థిక ఎదుగుదలకి ఇందిరా మహిళా శక్తి పథకం ఎంతగానో దోహద పడుతుందని, మహిళలు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందుతున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగామ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సౌజన్యంతో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాళ్లను శుక్రవారం కలెక్టర్ ప్రారంభించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ హర్షవర్ధన్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**యువతకు జాబ్ గ్యారెంటీతో ఉచిత స్కిల్ ట్రైనింగ్**

జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో.. LSC (Logistics Skill Council) Redington Foundation (COLTE) సహకారంతో జాబ్ గ్యారెంటీతో కూడిన ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. లాజిస్టిక్స్ రంగానికి చెందిన వివిధ విభాగాల్లో నైపుణ్య శిక్షణ అందించి, శిక్షణ పూర్తైన అనంతరం 100 శాతం ప్లేస్‌మెంట్ తో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.








## సోమన్న హుండీ ఆదాయం రూ.18.04 లక్షలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ 18,04,055 సమకూరినట్లు ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. 2025 అక్టోబర్ 09 నుండి 2026 జనవరి 01వరకు భక్తులు హుండీలో సమర్పించిన 85 రోజుల కానుకల ఆదాయాన్ని శుక్రవారం ఆలయం కళ్యాణ మండపంలో లెక్కించారు. కొడవటూరు శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం ఈవో చిందం వంశీ పర్యవేక్షణలో లెక్కింపు కొనసాగింది. అమెరికా కరెన్సీ నోట్లు 13 (88డాలర్లు) వచ్చినట్లు ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపులో సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, ఆలయ సిబ్బంది. శ్రీసోమేశ్వర, రాజరాజేశ్వరి సేవా ట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిపిటిఎఫ్ నూతన క్యాలెండర్ మండల విద్యాశాఖ అధికారి బుధారపు శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం అందరూ అంకిత బావంతో పనిచేయాలని అన్నారు. టీపీటీఫ్ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందన్నారు. హక్కుల సాదనతో పాటు బాధ్యతలు నిర్వహించాలన్నారు. టీపీటీఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమరపు ఐలయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అలసత్వ దొరణి అవళంబిస్తుందన్నారు. ఉపాధ్యయ సమస్యల పై ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలన్నారు. జిల్లా కార్యదర్శి పెండ్లి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రమేష్, రాజలింగం, గౌరీశంకర్, వెంకటేశ్వర్లు, ఎల్లగౌడ్, లక్ష్మయ్య, దయాకర్, మురళి, చిరంజీవి, సత్యం, ఉపాధ్యాయులు సదయ్య, శ్రీధర్, కవిరాజు, కర్ణాకర్, ప్రదీప్, అంబ భవని, అనూష పాల్గొన్నారు.



## వార్డు సభ్యురాలికి సత్కారం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** గూడూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ మాచర్ల స్వరూప పుల్లయ్య, ఏడో వార్డు మెంబర్ కొండపర్తి విజయలక్ష్మి విష్ణుమూర్తికి సదాశివ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి దంపతులు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించారు. మెరుగైన ప్రజా పాలన అందించాలని ఆకాంక్షించారు.

## పైడిపల్లిలో ఉర్సు ఉత్సవాలు

**పాలకుర్తి వాణి, వరంగల్ :** పైడిపల్లి ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భం గా కలెక్టర్ హజ్రారత్ నూరొద్దీన్ బాబా ను దర్శించుకొని దర్గా విశిష్టతను మత పెద్దలను అడిగి తెలుసుకొన్న అనంతరం చాదర్ సమర్పించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్ డి ఓ సుమ ఖిలా వరంగల్, వరంగల్ తహసిల్దార్ లు ఇక్బాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం అందజేత

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ విద్యార్థులకు సహాయం చేయడంలో ముందు ఉంటున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవంగరలో 10వ తరగతి చదివే 57 మంది విద్యార్థిని, విద్యార్థులకు సొంత ఖర్చులతో శుక్రవారం సాయంత్రం స్నాక్స్ అందజేశారు. ఈ నెల మొత్తం స్నాక్స్ విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. నెల మొత్తం విద్యార్థులకు స్నాక్స్ అందించే విషయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి బుధవారం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.




## కలెక్టర్‌కు సురేష్ నాయక్ శుభాకాంక్షలు

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ కు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341